ఇళ్ల దరఖాస్తుల పరిశీలన వేగంగా పూర్తిచేయాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, డిసెంబర్ 9: ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 3,09,068 దరఖాస్తులు ఇందరమ్మ ఇళ్ల కోసం వచ్చినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను పరిశీలించి వివరాలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. డీఆర్‌డీఓ అప్పారావు, డీఎంహెచ్‌ఓ కోటాచలం, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, ఏఓ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ రాంబాబు పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఆర్‌డీఓ అప్పారావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, డీపీఓ నారాయణరెడ్డి, నర్సింహారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో ప్రతిభ

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 9: జాతీయ స్థాయిలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్‌లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఆయన అభినందించారు. 5వ తరగతికి చెందిన పి.వేదాన్షి, రిష్విక్ సాయి (6వ తరగతి), వై.వీక్షణ, వి.గౌతమ్, జయసూర్య (8వ తరగతి), కార్తికేయ, శ్రీవాత్సవ్, వి.వైష్ణవి (9వ తరగతి), పి.జయేంద్ర, కె.అభినవ్ (10 వ తరగతి) జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. డైరెక్టర్లులు జెల్లా పద్మ, బింగి జ్యోతి పాల్గొన్నారు.

'రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి'

గరిడేపల్లి, డిసెంబర్ 9: రైతులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు గంటా సుధాకర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని గడ్డిపల్లి సొసైటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, బచ్చు కృష్ణయ్య, సీఈఓ బచ్చు సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

'సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

నూతనకల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సూర్యాపేట, డిసెంబర్ 9: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరసనలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పే స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రసూతి సెలవులు ప్రకటించాలని కోరారు. ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. నేరేడుచర్లలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ నిరసనకు మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు.

ఏపీఓకు ప్రశంసాపత్రం అందజేత

చివ్వెంల, డిసెంబర్ 9: మండలంలో అత్యధికంగా ఉపాధి హామీ పని దినాలు కల్పించినందుకు ఏపీఓ ఇరుగు నాగయ్యకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాంబాబు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, అదనపు డీఆర్‌డీఓ శిరీష, డీపీఓ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయపద్రం చేయాలి

● జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 9: భారత కమ్యూనిస్ట్ పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 30న నల్లగొండలోని ఎన్జీ కాలేజీ ఆవరణలో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో బహిరంగ సభ కరపత్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల శంబిరెడ్డి, కామళ్ల ఆనంద్, జాన్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

తుంగతుర్తి, డిసెంబర్ 9: పెండింగ్‌లోని బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తాజా మాజీ సర్పంచులు సోమవారం 'చలో అసెంబ్లీ'కి పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం అప్పుల తెచ్చి పనులు చేపట్టామని, బిల్లులు అడిగితే అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు లకావత్ యాకు నాయక్, మామిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల: మండలంలో పల్లెపంగ నాగరాజు, హుస్సేన్, మాగంటి సైదులు, మేము అనంతరెడ్డి, మధు, నగేశ్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

గరిడేపల్లి: మండలంలో మాజీ సర్పంచులు గీత జ్యోతి, నకిరేకంటి ప్రసాద్, జోగు సరోజిని, నల్లపాటి వీరమ్మ, వీరంరెడ్డి లక్ష్మి, కుసుమ వెంకటమ్మ, నాగిరెడ్డి, మీసాల అపర్ణ, పేరుపోయిన మల్లీశ్వరి, పుట్ట పాపమ్మ, బొలిశెట్టి సురేంద్రబాబు, వెన్నెం రవీందర్‌రెడ్డి, త్రిపురం సీతారాంరెడ్డి తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

మోతె: మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పొనుగోటి నరసింహారావు, గుగులోతు శంకర్‌నాయక్, గుండాల గంగులు, ఏపూరి వీరస్వామి, శ్యామలేటి కోటేశ్, భూక్యా గాంధీ, భూక్య బాబు, మల్సూర్, బానోతు ధూన్సి, బాలునాయక్, నూకల శ్రీనివాస్‌రెడ్డి, బానోతు ఉమవెంకన్న, నూకల యుగంధర్‌రెడ్డి, ఏపూరి సాయి, సంద్ర పద్మ, కృష్ణ, నూకల నరసింహారెడ్డి, వాసంశెట్టి రమేశ్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

తిరుమలగిరి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఆకుల వీరయ్య, బెడద కర్ణాకర్, రవినాయక్, దేవానాయక్, మోహన్‌బాబు, రవి తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

నూతనకల్: మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మూడి లింగారెడ్డి, కొచ్చెర్ల బాబు, కొంపెల్లి రాంరెడ్డిని అరెస్ట్ చేశారు.

చివ్వెంల: జూలకంటి సుధాకర్‌రెడ్డి, భద్రు నాయక్, బొయిళ్ల కృష్ణ, కంచర్ల గోవిందరెడ్డి తదితరులను అరెస్ట్ చేశారు.

పెన్‌పహాడ్: మండలంలో అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు బిట్టు నాగేశ్వర్‌రావు, బండి రామకృష్ణారెడ్డి, నెమ్మాది నగేశ్, షేక్ షరీఫ్, దరావత్ బిక్షం, బానోతు లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

చిలుకూరు పోలీసు స్టేషన్‌లో..

తుంగతుర్తి పోలీసు స్టేషన్‌లో..

మద్దిరాలలో..

నూతనకల్ పోలీసు స్టేషన్‌లో మాజీ సర్పంచులు

గరిడేపల్లి: పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

నేరేడుచర్ల: తాజా మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

మోతె: అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

నాగారం పోలీసు స్టేషన్‌లో..

చివ్వెంల పోలీసు స్టేషన్‌లో మాజీ సర్పంచులు

పెన్‌పహాడ్‌లో అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● ఎస్ఐ పరమేశ్

మేళ్లచెర్వు, డిసెంబర్ 9: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ పరమేశ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని హేమ్లాతండా కస్తూర్బా విద్యాలయంలో గంజాయి, సైబర్ నేరాలపై పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థిను లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. లైంగిక వేధింపులపై 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ హరిత, పోలీసు సిబ్బంది గోపి, మధుకర్‌రెడ్డి, కళా బృందం ఇన్‌చార్జి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీఓకు కార్యదర్శుల వినతి

చిలుకూరు, డిసెంబర్ 9: సర్వేలతో తమకు భారం పెరుగుతోందని, తమపై పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని సర్వే చేయడం ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే బాధ్యత నుంచి తమను తప్పించాలని కోరారు. సంఘం మండలాధ్యక్షుడు అజ్మతుల్లా, ఉపాధ్యక్షుడు షర్పుద్దీన్, బెల్లంకొండ రాము, పూల శ్రీను, రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'మానవ హక్కుల వేదిక మహాసభలను జయప్రదం చేయాలి'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 9: ఈ నెల 14, 15వ తేదీల్లో ఏపీలోని అనంతపురంలో నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అక్కనపల్లి వీరస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కుంట్ల ధర్మార్జున్, చింతమల్ల గురువయ్య, మాండ్ర మల్లయ్య, న్యాయవాదులు వీరేశ్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

మఠంపల్లి, డిసెంబర్ 9: అదుపుతప్పి కారు బోల్తాపడిన ఘటన మండల కేంద్రంలోని రఘునాథపాలెం రోడ్డులో కప్పలవాగు వద్ద సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మేళ్లచెరువు మండలం వేపల మాదారం గ్రామానికి చెందిన ముగ్గురు కారులో మఠంపల్లి మండలంలోని అంజలీపురంలో ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. తిరిగి సొంత గ్రామానికి వెళ్తున్న క్రమంలో కప్పలవాగు దగ్గర కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలంలో బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు.

కారు, ఆటో ఢీ

● ఒకరికి గాయాలు

మద్దిరాల, డిసెంబర్ 9: కారు, ఆటోఎ దురెదురుగా ఢీకొన్న ఘటన మద్దిరాల శివారులోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పాత సూర్యాపేటకు చెందిన ఓ ఆటో మద్దిరాలకు వస్తుండగా, హైదరాబాద్ నుంచి ఓ కారు కురవి వెళ్తోంది. మండల కేంద్రం శివారులోని జాతీయ రహదారిపైకి రాగానే రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

18న సీఎంఆర్ ధాన్యం బహిరంగ వేలం

గరిడేపల్లి, డిసెంబర్ 9: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18న తాసీల్దార్ కార్యాలయంలో పలువురి నుంచి స్వాధీనం చేసుకున్న 315.53 క్వింటాళ్ల సీఎంఆర్ ధాన్యానికి బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తాసీల్దార్ బండ కవితరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాలనుకున్న వారు ట్రేడింగ్ లైసెన్స్ కలిగి ఉండి, గరిడేపల్లి తాసీల్దార్ పేరుతో రూ.4 వేలు డీడీ తీసి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

వీఓపై తాసీల్దార్‌కు ఫిర్యాదు

మద్దిరాల, డిసెంబర్ 9: మండలంలోని గోరెంట్ల వీఓఏ మహిళా సంఘం డబ్బులను పక్కదారి పట్టించిందని, చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా సంఘం సభ్యులు సోమవారం తాసీల్దార్ అమీన్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. డబ్బులు కట్టాలని తమకు బ్యాంక్ నుంచి నోటీసులు వస్తున్నాయని, తమను ఆదుకోవాలని కోరారు.

నేడు రైతునేస్తం సమావేశం

మఠంపల్లి, డిసెంబర్ 9: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా యాసంగి కూరగాయల సాగుపై అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని రైతులు సకాలంలో హాజరై కూరగాయల సాగులో పాటించాల్సిన మెళకువలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

వివాదాస్పద అంశాలతో ప్రభుత్వ కాలయాపన

● మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 9: సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడుతుందని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని అంజలీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ మేధావులతో, ఉద్యమకారులతో చర్చించి తెలంగాణ తల్లి విగ్రహానికి రూపురేఖలు దిద్ది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని ప్రతిబింబించేలా ఆవిష్కరించారని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా తెలంగాణ తల్లి విగ్రహానికి రూపురేఖలను మార్చి చెయ్యి గుర్తుతో ఉండే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం పక్కన పెట్టి వివాదాస్పదమైన అంశాలతో కాలయాపన చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

తెలంగాణ అస్తిత్వాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్

● బీఆర్ఎస్ తుంగతుర్తి మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, డిసెంబర్ 9: తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గుండగాని దుర్గయ్య గౌడ్, పోలెపాక సోమయ్య, తునికి లచ్చమ్మ, గోపగాని శ్రీను, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు

● మాజీ ఎంపీపీ కవితారాములుగౌడ్

తుంగతుర్తి, డిసెంబర్ 9: సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించిన విగ్రహం తెలంగాణ అమ్మ కాదని, సోనియమ్మ బొమ్మ అని మాజీ ఎంపీపీ గుండగాని కవితారాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పాలిట భస్మాసుర హస్తం కాబోతోందని మండిపడ్డారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి చరిత్ర హీనులయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే తిరుగుబాటు చేస్తారని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

'పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో నైపుణ్యం'

కోదాడ రూరల్, డిసెంబర్ 9: పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయని ఎంఈఓ ఎండీ. సలీంషరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బయోసైన్స్ ఫోరం అధ్యక్షుడు ఎల్.దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ్మక కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజు పాల్గొన్నారు.

చిలుకూరు: మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో జీవశాస్త్రం సబ్జెక్ట్‌పై మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎంఈఓ గిరిబాబు పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఆర్.అప్పిరెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి ఎంఈఓ రవి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎం.ఎన్.వస్త్రంనాయక్, మల్లారెడ్డి, రెడ్యానాయక్, పవిత్ర, షేక్ ఉమర్, ఉపేందర్, రవి పాల్గొన్నారు.

అర్వపలి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎంఈఓ బాలునాయక్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాగయ్య, ఉపేందర్, కృష్ణయ్య, గౌతమి, రేణుక పాల్గొన్నారు.

నేరేడుచర్ల: తెలంగాణ జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, హెచ్ఎం మధు ప్రశంసాపత్రాలు అందించారు.

'రైతులు వరికొయ్యలను కాల్చొద్దు'

గరిడేపల్లి, డిసెంబర్ 9: రైతులు వరికొయ్యలను కాల్చడం వలన కాలుష్యం పెరుగుతుందని మల్లారెడ్డి విశ్వవిద్యాలయ అగ్రికల్చర్ విద్యార్థినులు తెలిపారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు సోమవారం గడ్డిపల్లి, కీతవారిగూడెం గ్రామాలను సందర్శించి డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగుపై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడి 10 శాతం అధికంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు హర్షిణి, అనూష, నందిని, లావణ్య, గీతిక, శ్రీవర్షిణి, కిరణ్మయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన తేది:05.12.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:16-12-2024 సోమవారం రోజున మ॥గం॥1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండరు కం-బహిరంగ వేలములు జరుపబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర.సం	వేలము వివరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	10,00,000-00	2000-00	ఏదేని జాతీయ బ్యాంకులో NGB నల్లగొండ ( ) ద్రాంచ నందు చెల్లుబాటు అవునట్లు డి.డి. తీయవలెను.
2	గాజులు & కిరాణం మానిటర్ షాపు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	1,00,000-00	1000-00	
3	మిఠాయి అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	50,000-00	1000-00	

నోటు: డిపాజిట్ డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డి.లు E.O. Sri Yellamma Temple, Dharveshpuram పేరుమీద తీయవలెను.

శ్రీమతి అన్నెపర్తి సులోచన, సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ — గ్రామ పెద్దలు — జల్లపల్లి జయరామయ్య, కార్యనిర్వహణాధికారి, సెల్: 99519 99438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9000010884, 9949609848

నేటి నుంచి గీతా జయంతి ఉత్సవాలు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 9: దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భగవద్గీత జయంతిని పుర స్కరించుకొని ఈ నెల 9 నుంచి 15 వరకు గీతా జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐక్య వేదిక కన్వీనర్ వేణుగోపాలాచార్యులు, కో కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక భగవద్గీత పారాయణం నిర్వహించి మాట్లాడారు. 15న ముగింపు కార్యక్రమాన్ని పట్టణంలోని రవి మహల్‌లో నిర్వహించనున్నామని, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి పాల్గొని భక్తులకు ప్రవచనాన్ని అందజేస్తారని తెలిపారు.

'లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలి'

గరిడేపల్లి, డిసెంబర్ 9: జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా కక్షిదారులు పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. భూ వివాదాలు, ప్రామిసరీ నోటు కేసులు, కార్మికుల వివాదాల కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఆస్తి విభజన వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు వంటి పెండింగ్ కేసులను ఈ నెల 14న హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మఠంపల్లి: విజేతలతో హెచ్ఎం వెంకటేశ్వర్లు తదితరులు

మఠంపల్లి, డిసెంబర్ 9: విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని వర్ధాపురం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల విజేతలకు సోమవారం ప్రోత్సాహక బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బహుమతుల దాత మధు, ఉపాధ్యాయులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండలంలోని ఈటూరు జడ్పీ హెచ్ఎస్‌లో సీఎం కప్ పోటీల్లో భాగంగా సోమవారం వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆటలను ప్రారంభించారు. క్రీడల ప్రారంభోత్సవానికి తాసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంపీఎస్ఓ తదితరులు హాజరయ్యారు.

పాలకవీడు: మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ ఆవరణలో సీఎం కప్ పోటీలను ఎంపీడీఓ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కమలాకర్, ఎంఈఓ ఇంజమూరి కాటయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్